నీటి ముక్క కోసం
అల్లాడి పోయిన
ఆమె
జలకాలాడే
దశకి
ఎలా చేరుకుంది?

గంటి
వెంకటరమణ
కథ

# దూపైతందయ్యో

పొద్దున్నా, సాయంత్రం వాటర్‌టాంక్‌లు వచ్చి ఆ విశాలమైన ఆవరణ ముందు ఆగుతున్నాయి. పెద్ద పెద్ద వాటర్‌టాంకర్లని నింపేస్తున్నారు. ఎక్కడ చూసినా నీళ్ళే. ఏటికి వరద వచ్చినట్లు.

సాయమ్మ కళ్ళు పెద్దవి చేసుకుని చూసింది. బిందెడు బాసన్లు తోమడం, మోపెడు బట్టలువుతకడం చకచకా జరిగి పోతున్నాయి. అప్పటికే యాభైసార్లు మంచినీళ్ళు తాగింది. 'ఏదైనా వుపాయం వుంటే తన శరీరంలో పిడిగా తోలుతిత్తిలాంటిది వుంటే ఆ తిత్తినిండా నీళ్ళు నింపుకుని యింటికి తీసుకువెళ్ళేది.

అరమైలు దూరం నడిచివెళ్ళి బోరింగ్ కొడితే రెండు బిందెలు దొరకడం గగనం అయిపోతోంది. పెద్ద పిల్ల నీళ్ళు తీసుకువచ్చి, వచ్చి మూడ్రోజుల్నించి పడకేసింది. ఏడేళ్ళ భిక్షపతి నీళ్ళకోసం అల్లాడిపోతున్నాడు. ఒక్క చెంబుడు నీళ్ళు ఎవరూ చూడకుండా యింటికి తీసుకెడితే ఎంతా బాగుండి పోయేది. కళ్ళనిండా నీళ్ళు వచ్చాయి.

మేడమీది గదిలో వున్న పార్టీ లీడరు ముత్యాలరావు కిటికీలోంచి సాయమ్మని యింతింత కళ్ళేసుకుని నమిలి మింగేసేలా, కకుర్తిగా, ఆబగా చూస్తున్నాడు.

చీరకొంగుకి చేతిని తుడుచుకుంటూ మొహంమీద ఎండ పడుతుంటే మరోచేత్తో అడ్డుపెట్టుకుని ఆకాశంవైపు ఆశగా చూసింది. ప్రచండంగా వెలిగిపోతున్న సూర్యుడు నిప్పులు కక్కుతున్నాడు. ఆధాటికి మబ్బు ముక్క కనిపించడం లేదు.



వుస్సురంటూ హాల్లోకి వచ్చింది.

'అయ్యా... ఓ అయ్యా', అని పిలిచింది.

అమ్మగారుపొద్దున్నుంచీ, రాత్రివరకూ ఏవేవో గొప్ప గొప్ప సభలకీ, సన్మాలకీ వెడుతుంటారు.

ముత్యాలరావు క్రిందికి దిగివచ్చాడు.

హాల్లో ఓ వైపు నిలుచింది సాయమ్మ!

నేనిగ పొయ్యేస్తనయ్యా

'యిల్లు వూడ్చి శుభ్రం చేశావా?'

'గప్పుడే చేస్తి గదయ్యా'

'మీ అమ్మగారొచ్చేవరకూ వుండవా?'

'గియ్యేల పొద్దెనం కొస్తనన్నదయ్యా. యింటికాడ పోరగానికి పెయ్యి బాగలేదయ్యా. పోరి మూడు దినాల్నించి లేస్తలేదు.'

'వెళ్ళు, వెళ్ళు' కంగారు చెప్పాడు అతను. మరో నిమిషం ఆగమంటే ఏదో, ఏదో అడుగుతుందని భయం. ఏదు రూపాయల విలువ యీ అలగా జనానికి ఏం తెలుస్తుంది? చెమటని ధారపోసి సంపాదించాలి.

'అయ్యా'

విననట్లు వూరుకున్నాడు అతను.

'అయ్యా పద్రూపాలిప్పియ్యి రెడయ్యా. యింట్ల ఏం లేవ్వు'

'నా దగ్గరెక్కడదీ? అమ్మగారు రాగానే అడిగి తీసుకో' చెప్పాడు అతను. సాయమ్మ లాభం లేదనుకుందో ఏమో కాళ్ళీడ్చుకుంటూ యింటిదారి పట్టింది.

అరమైలు దాటి వెడితేగానీ సాయమ్మ గుడిసె రాదు. రాత్రి పార్టీ అయింది. సామాను బాగానే పడింది. రాత్రి చేసిన బిరాయానీ మిగిలింది పెట్టింది ముత్యాలరావు భార్య జగదాంబ. ముద్ద చేతిలోకి తీసుకోగానే తీగలు సాగుతోంది. ఘుప్పుమన్న వాసనకి కడుపులో దేవినట్లయింది. భళ్ళున వాంతి అయ్యేదే. అంతక్రితం కడుపులో ఏమి లేకపోవడంవల్ల కడుపులో పేగులు గొంతువరకూ వచ్చి ఆగినట్లయాయి.

ఆవిడెక్కడ చూస్తుందో అన్న భయంతో ఆ బిరియానీని చెట్లు పొదల్లోకి తోసేసి మట్టి కప్పేసింది. నీళ్ళ వాన్ రాగానే ప్రాణం లేచి వచ్చినట్లయింది. కడుపు నింపుకుందుకూ, నీళ్ళకి మొహం వాచడంవల్లా నీళ్ళు తాగింది. ఇప్పుడు తూలుతోంది. జ్వరంవచ్చినట్లుగా వుంది. నాలుగిళ్ళు చిప్పమెత్తుతే నాలుగు డబ్బులో, నాలుగుముద్దలో దొరుకుతాయి గానీ గొంతు తడుపుకుందుకు మంచినీళ్ళెవరూ పోయరు ధర్మాత్ములు.

చదువుకోని సాయమ్మకి ఆలోచనలు గొప్పగా వస్తాయి. వాటికి అక్షరరూపం యిచ్చేందుకు భాష తెలియదు. భాషకందని భావాలు లోలోపల నిక్షిప్తం అయిపోయి కసిగా మట్టి తీసుకుని మళ్ళీ నేలమీద విసిరేసింది. ఇంటికి చేరుకుందుకు అంగలు పట్టింది.

'అమ్మ! రీల్లే' కొడుకు తల్లిని చుట్టేసుకున్నాడు. సాయమ్మ గుడ్లనీళ్ళు గుడ్లల్లో దాచుకుంది. 'రీల్లే' గుడిసె ఎగిరిపోయేట్లు ఏడుస్తున్నాడు వాడు.

'రీల్లు... రీల్లు... ఏడికెల్లి తెత్తురో కొడ్కా. బన్ను, గిన్నెత తెస్తుంది. ఏ పులిస్తర్ నాయ్ను' ఆ మాటలువాడితో అనలేదు.

చిన్ని గుండె పగిలి పోతుందని భయం. పిల్లది మూల్గుతోంది. పిల్లవాడి మాట విననట్లు నటిస్తూ కూతురి మంచం దగ్గరికి వెళ్ళింది.

నీరసించిన కళ్ళని బరువుగా పైకెత్తి తల్లివైపు చూసి నాలిక చాపింది జ్వరపడ్డ కూతురు.

'ఏం గావాల్నే బిడ్డా. ఎట్లుందేగిప్పుడు. సెప్పు బిడ్డా సెప్పు. నెత్తినొస్తుందా? పెయ్యి ఎట్లుందే...'

'వూ' దూపై తుందమ్మా. దూపు. జరన్నిరీల్లు గొంతుకల పొయ్యే.

'ఒర్లేవుడో, నేనేం జేతురో నాయ్నా! గిట్ల పుట్టిండ్రీ బిడ్డలు. దూపంట దూపు. ఏడికెల్లి తెత్తు...' సాయమ్మ గొంతులో ఆగిపోయాయా మాటలు. గబుక్కున గుడిసెలోంచి బయటికి వచ్చింది. పక్కింది గుడిసెముందు నిలుచుంది. అక్కడ చెంబుడు నీళ్ళని చిన్న గ్లాసులో సగంకంటే తక్కువగా ఔన్సుమందు యిచ్చినట్లు యిస్తోంది ముత్తవ్వ పిల్లలకి.

'వదనే ... ఓ వదనే' సాయమ్మ పిలుపు విని తల పైకెత్తింది ముత్తవ్వ. 'ఏందొదినే. లోపటికి రా! గాడనే నిలబడితివి ఏంది?' వచ్చిన నీళ్ళ చెంబు పొయ్యిపక్కకి పెట్టేయడం సాయమ్మ చూసింది. అయినా సిగ్గువిడిచి అడిగింది! 'పిల్లదాన్కి జరమొచ్చె. మందు మాకులకైతే ఫికరైతే లేదొదినా! జరని రీల్లు కావాల్నొదినా.'

ముత్తవ్వ మొహం నల్లబడిపోయింది. సత్తెంగొదినె. సుక్క రీల్లు లేవు. మందివ్వస్తనంటే గీ రెండురూపాలయా తీస్కో.'

ఈసారి సాయమ్మ తెల్లబోయింది! పైసల్లేకుంటే మానె. యీడిదంక ఎన్నడు అవద్దాలాడ లేదెవులూ. ఏం కాలమొచ్చె ఫీరీల్లగురించి అవద్దలాడుతున్ను. థూ నీయవ్వ! మనసులో జనాన్ని తిట్టుకుంది. రెండురూపాయలూ తీసుకుని యింట్లోకి వచ్చింది.

భిక్షపతి ఏడ్చి ఏడ్చి అలసిపోయి సొమ్మసిల్లినట్లు నేలమీద పడుకున్నాడు. పది పదిహేను రోజుల్నుంచీ స్నానం చేయలేదు. దగ్గరకొస్తే కంపు కొడుతున్నాడు వాడు. వాడి శరీరం మీద ఈగలు వాలి వాణ్ణి పీక్కు తుంటున్నాయి. సాయమ్మకి కడుపు తరుక్కుపోతోంది. ఒక్క చెంబుడు నీళ్ళుంటే వాడి వొళ్ళు తుడిచేది. అటు తల తిప్పి చూసి గతుక్కుమంది. వచ్చిన పిల్ల మంచం దగ్గరకి వచ్చి పరీక్షగా చూసింది. పొట్ట వీపుకి అతుక్కుపోవడంవల్ల వూపిరి ఆడుతున్నట్టు కనిపించడంలేదు.



నెల

"ఏమండోయ్... మనమ్మాయి నెలతప్పిందండీ" చెప్పింది కాంతం భర్తతో.

"హాయ్... అయితే నేను తాతయ్యను కాబోతున్నానన్నమాట" సంతోషంగా పెద్ద గంతేశాడు సూర్యారావు.

"మీ మతిమరుపు ఏడ్చినట్టే వుంది. దానికింకా పెళ్ళి కాలేదు కదండీ" చెప్పింది కాంతం.

ఓ.వెంకటపద్మనాభరావు (హైదరాబాద్)

సాయమ్మ మాడలేక పోతోంది. కొమరయ్య మేస్త్రీ పనిచేసేవాడు. వాడు పెద్ద అంతస్తుకి తాపీ పని చేస్తూ 'పెడీల' మీంచి పడ్డాడు. పడగానే ప్రాణం పోయింది. అప్పటినుంచీ సంసారాన్ని ఈడ్చుకువస్తోంది సాయమ్మ.

అరుబయటికి వచ్చి చుట్టూ చూసింది. చుట్టూ గుడిసెలు. చాలా ఏళ్ళ క్రితం అక్కా, వదినే, అత్తమ్మా అంటూ స్వంతవాళ్ళల్లా మాట్లాడుకునేవాళ్ళు. 'దావత్తు' లిచ్చుకునేవాళ్ళు. 'గీ నీల్ల పీనెల్ల గిట్ల పాడైందేంది దునియ? ఎవులన్న నీల్ల కొరకట్ల దుష్మనైపోతరా ఏంది? గీ నీల్లు పాడుగాను!' శాపనార్థాలు పెడుతోంది.

రిక్షా సైదులు వచ్చాడు. సాయమ్మనో చూపు చూసి 'ఏందవ్వో గట్ల సేతులిరుస్తున్నవ్. ఏమాయె'

సాయమ్మ వాడి చూపుల్ని పట్టించుకోలేదు. వస్తున్న ఏడుపుని ఆపుకుంది. 'అన్న! నా కాల్మొక్కుత, నీ బాంచనైత జొన్ని నీల్లు తెచ్చియ్యే. పోరగాడు గట్లనే పండిండు!'

సైదులు ఫొల్లున నవ్వాడు. 'నీల్లా. మజాకైతందా ఏందీ! ఎవులిస్తలు? బోరింగ్‌లన్ని ఖరాబైనయ్. ఓ పెల్ల ఐద్రూపాలు టిపిని తింటే రెండు గలాసులు నీళ్ళిచ్చిన్రు. రిక్ష తొక్కెటోళ్ళందరూ గాడ్కె పోతున్రు. నీతాన ఐద్రూపాలున్నయ్యా!

'వున్నాయన్నా' చప్పున నాలుక్కరుచుకుంది! లేదన్న నీ బడ్డి (ప్రమాణంగా) రెండ్రూపాయలున్నయి. ఒక్కొకంటె ఒక్క గలాసు తెచ్చియ్యె అని పాసం కొట్టుకుంటాది. పొల్ల (పిల్ల)కి సోయి (స్పృహ) లేదు. ఏం జేతు! రెండు చేతులూ ఎత్తి దండం పెట్టేసింది.

సైదులు గమ్మత్తుగా నవ్వాడు. 'నాతానంటే యిస్తుంది. రిచ్చ కిరాయిబోను నీల్లు తాగొచ్చినా. రెండ్రూపాలిస్తే ఓటేలోడు ముడ్డిమీదలా తన్నెల్లగొడతడు. నీయవ్వ.. దూపాల్లేవు, నీల్లు లేవు. ఎన్ని దినాలిట్ల బతకాల్నో ఏమో... నాకెర్కయిత లేదు.'

సాయమ్మ బిక్క చచ్చిపోయింది. పిల్లలిద్దరి సంగతి క్షణం మరచి పోవాలనుకుంది. సైదులింకా వెళ్ళిపోలేదు. కడుపులో బాధ కక్కేస్తే సగం ప్రాణం కుదుట పడుతుందనుకుంది. అక్కడే రాయమీద చతికిలబడింది.

'అన్నా. గాయన్నకి ఓ పెస్తె గెర్పిండు కంద. నీల్లు తెచ్చియ్యడా'.

'ఓ.హో.హో', ఫొల్లున నవ్వాడు సైదులు! 'ఓటేందే..గాయనేడి కెల్లి తెత్తడే ఎర్రిమొగవా.'

'గదేదో గంగనంట, తెస్తడంటున్రు యీవాడ గట్టోల్లంతా'

'వూకోమె! వూకో! గయన్నీ గాపోల్ల మాటలు. నీకు నాకేమెరికైతదె గమ్మునుండు. ఎవులన్న యింటె మీదినించి బద్నామైతం. పోలీసోళ్ళు పట్కపోగలు.'

'గిందేదయ్యో,' ఆశ్చర్యంగా చూసింది సైదులువైపు! 'నాకెర్కయిత లేదన్న గీడైతె నీల్లు రాకపోయె. నేను బాసన్లు తోమ్తజూడు గా యింట్ల గన్ని నీల్లెక్కడివె'

పైరులు గొప్పగా మీసంమీద చేయివేసి, మొత్తం రాజకీయాల్ని ఔపోసన పట్టిన మేధావిలా నిలుమని అన్నాడు. 'శ్రీ డాయె. గాయనింట్కి రాకుంటే యీడ్కొస్తయ్యా లీల్ల టాంకర్లు. గొప్పోల్లు, గొప్పోల్లు యిస్తరు, పుచ్చుకుంట్రు.'

'ఆడి పిల్లలంటిడి (ఆడపడుచులు) రెండ్రూపాలకి బియ్యం మిస్తండు... మరేందన్నా గీడ్కి ఒక్క సుక్క లీల్లు రాకపాయె. మనోల్లందరేంటి కద్దరు.'

'ఎవుల్లే'

'గాయన్నే'

'మంచిగుంది సెకత. పొద్దుగాల పొద్దుగాల నీపానం బాగాలేదా ఏందె గిట్ల లగాయించినవ్ (ప్రారంభించావు). సప్పుడు సెయ్యక యింట్లకు పోమె నీయవ్వ;' పైరులు రిక్షా తీసుకుని వెళ్ళిపోయాడు. పిటపిటలాడే అందంలో బింకంగా వుండే సాయమ్మని వల్లో వేసుకోవాలనుకున్నాడు వాడు. పోయి పోయి నీళ్ళడుగుతోంది. తారెత్తిపోయి రిక్షాని స్పీడుగా తొక్కుతూ కదిలిపోయాడు.

సాయమ్మకి లోపలికి రావాలనిపించలేదు. పొయ్యిలో పిల్లిలేవలేదు. ఏదుద్దామన్నా నీళ్ళు లేవు. అంతా కరువు. నీటి కరువు. ఎడారిలా కనిపిస్తోంది. మనసుకూడా ఎడారై బీటలు బారిపోయినట్లుంది. వెళ్ళి కొంగు పరుచుకుని పడుకుంది.

మర్నాడు పిల్లలిద్దరికీ గంటలో వచ్చేస్తానని చెప్పి ముత్యాల రావింటికి బయలుదేరింది. నడిచి నడిచి ప్రాణంమీదికి వస్తోంది. ఆ యిల్లు చేరుకునేసరికి పూర్తి ప్రాణం పోయినట్లయింది. పనులన్నీ నెమ్మదిగా ముగించుకుంది. జగదాంబ మీటింగుకని వెళ్ళి ఆ క్రితం రాత్రి నుంచీ యింటికి రాలేదు. పైసకి గడ్డితినే ముత్యాలరావుమిగిలిన .నౌకర్లందర్నీ పంపేశాడు.

బాసన్లు కడిగి బోర్లించింది ముత్యాలు. ఎలాగైనా అతని కాళ్ళమీదపడి బిందెడు నీళ్ళు తీసుకువెళ్ళాలని నిశ్చయించుకుంది. ముత్యాలరావు తీరిగ్గా ఆమెనే చూస్తున్నాడు. గేటు వేసివుంది. గేటు దగ్గర ఆల్సేషియన్




## స్టూవర్ట్ తపన

అతడి పేరు స్టూవర్ట్ హోంబ్స్! బ్రిటన్ దేశానికి చెందిన 41 సంవత్సరాల ఈ వ్యక్తి ఉద్యోగం మానేసి 1984 నుంచి రోడ్లమీదే తిరుగుతున్నాడు. ఒక జత బట్టలతో ఒకే సూట్‌కేస్‌తో బ్రిటన్ నగరాల్లో అందరికీ దర్శనమిస్తూ ఉంటాడు. అతని చేతిలో "సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం! సిగరెట్ తాగడంవల్ల ప్రతివారం బ్రిటన్‌లో వెయ్యిమంది చనిపోతున్నారు" అనే బ్యానర్ ఉంటుంది. తాను చనిపోయే లోపు బ్రిటన్‌లో సిగరెట్ తాగే వారి సంఖ్యను పూర్తిగా తగ్గించాలనేది తన లక్ష్యమని అయన తపించిపోతూ ఉంటాడు! ఏదో ఒక సందర్భంలో బ్రిటిష్ టీవీ తెరమీద కన్పిస్తూనే ఉంటాడట ఈ స్టూవర్ట్! ఆల్ ది బెస్ట్ సార్!

జూపిటర్

కొత్తవాళ్ళు వస్తే ఓరకంగానూ, భార్య వస్తే ఓ రకంగానూ అరుస్తుందని అతనికి తెలుసు.

సాయమ్మ వైపు చూస్తున్నాడు అతను. ఓ వానజల్లు పడ్డాక వచ్చే అల్లనేరేడు పండులా మిలమిలా మెరిసిపోతోంది. తుమ్మెదలువేలకొద్దీ గుంపుగా ఓచోట చేర్చినట్లు నల్లగా నెత్తిన ముట్టుకున్న ఆమె కొప్పు మరీ ముద్దుగా వుంది.

రెప్పలల్లార్చినప్పుడు ఆల్చిప్పల్లా, ఎద్దుకళ్ళల్లా, తెల్లని గవ్వల్లా, కలువరేకుల్లా యింతింతేసి కళ్ళు సిరులొలుకుతున్నాయి. రయిక దాచలేని బొమ్మలు అతని కళ్ళకి సూదంటు రాయిల్లా తగుల్తున్నాయి. అడవిలో పూల అందం లాంటిదే సాయమ్మ అందం. నాగరిక ప్రపంచంలో లిప్‌స్టిక్ పూసుకున్న పెదవుల్లూ, దట్టంగా అద్దుకున్న పౌడరూ, పైగా బ్యూటీపార్లర్‌కి వెళ్ళి డైయింగ్ చేయించుకున్న తలవెంట్రుకలూ యిప్పుడతనికి వెగటు తెప్పిస్తున్నాయి.

దూరంనుంచే ఆమె అందాన్ని తమకంగా జుర్రుకుంటుంటే అంత ఎండలోనూ ఎ.సి.రూమ్‌లో వున్నట్లు మరిచెప్పని పొందుకోసం తహతహలాడుతున్నాడు. ఓసారి ఆమెని కౌగిలించుకుని ఆ బొమ్మల్లో తలదూర్చి ఆ తరువాత ఆమెని నలిపేసి తన కోర్కె తీర్చుకోవాలని వుంది. ఒకటా రెండా నాలుగేళ్ళనుంచీ సాయమ్మ మీద కన్నేశాడు. ఒక్క సాయమ్మమీద అనేమిటి పైసా ఖర్చుకాకుండా పొద్దికగావున్న ఆడది తేరగా వస్తే ముత్యాలరావు మొహమాట పడడు.

చెమటకి తడిసి చిత్తడిలా వున్న ఆమె దగ్గరగా వెళ్ళాడు.

తలెత్తి సాయమ్మ లేచి నిలుచుంది. ముత్యాలరావు డబ్బున్నవాడు. అమ్మగారంటే హడలిపోతాడు. ఎప్పుడూ మాట్లాడదు. మరెప్పుడూ తలెత్తదు. అంతే తెలుసు దానికి.

'ఏంటయ్యగారు'.

దాని గొంతు కిన్నెరలు వీణ మీటినట్లు వినిపిస్తోంది. తక్కున ఆగిపోయాడు. అప్పుడూ వుచితానుచితాల గురించి క్షణం ధ్యాస ఆమె మీద వదిలిపెట్టాడు.

'చెప్పవే. పనైపోయిందా?'

'అయిందయ్య' అని 'అయ్యా' అని పిలిచింది.

'ఏంటే?' గొంతుని సాధ్యంలయినంత మార్దవంగా మలుచుకుని చూశాడు ఆమె వైపు.

'అయ్యా నాలుగు రోజుల్నుంది మావాడ కట్ల లీల్లు లేవయ్య. పొల్లగాడు, పొల్ల ఏడుస్తన్నరు. ఒక్క కుండెడు లీల్లప్పియ్యి నీకాల్మొక్కుత. నీ బాంచనైత. రెండ దినమిడిసి దినం లీల్లొత్తున్నయి. ట్యాంకర్లు అస్తన్నయి. నా పొల్లగాన్కి. పొల్లకీ పానం మీదికొస్తుందయ్యా. జరన్ని లీల్లిప్పియి. దూపంటే దూపైతుందయ్య.

ఏడుపు ఆపుకోలేక పోతోంది సాయమ్మ.

ముత్యాలరావు క్షణం ఆలోచించాడు. అతనివైపు ఆ యింట్లో ఎక్కువైన నెల్లలోకి వెళ్ళిపోతున్న నీళ్ళవైపు ఆశగా మార్చిమార్చి చూస్తోంది. 'దినాము యీ అయ్య పోరగాండ్లు సబ్బుల మున్గుతరీ తొట్టెల్ల.

గారీల్లయినా తీస్కపొమ్మంటె ఎంత ముద్దుగుంటుం?'

'అయ్యో. నీ కాల్ల కాడ పడుంట. జర లీర్లిప్పియ్యి, దూపైతుందయ్యో'

అతని కాళ్ళమీద పడింది సాయమ్మ.

ముత్యాలరావు జాగ్రత్తగా లేవనేత్తాడు. జానిపైట సంగతీ చెదిరిన చీర సంగతీ గుర్తించే స్థితిలోలేదు ఆమె. కొడుకూ, కూతురే కనిపిస్తున్నరు.


'ఏమన్నావు? రోజు విడిచి రోజు యిక్కడ నీళ్ళు వస్తాయంటున్నావా? దాందేముందే రోజూ నువ్వూ నీ పిల్లలూ వచ్చి స్నానం చేయండి. ఒకటేం ఖర్మ నువ్వూ నీ కూతురూ పది బిందెలుపట్టుకుపోండి. అమ్మగారు వచ్చిన రోజున మాత్రం నీ పిల్లల్ని తీసుకురాకు తెలిసిందా?'

'ఏమన్నావు? నాకాళ్ళ దగ్గర పడుంటావా? భేష్! అలాగే కానీ... నువ్వొక్కదానివే అయితే ఎలాగే సాయమ్మా. నీ కూతురుంది మాశాప్ దాని పేరేమిటి చెప్పావు? ఏదో ఒకటి 'ఆ మధ్య మా యింట ఫంక్షన్లో చూశాను. పిల్ల నీ పోలికే. బాగుంటుంది.'

రోజు విడిచి రోజువచ్చినట్టే అదే నీళ్ళు వచ్చినట్లు నువ్వోరోజూ, నీ పిల్లో రోజూ వచ్చి నా దాహం (దూపు ) తీర్చండి. అర్థం అయిందా. ఇక నీ యిల్లుబంగారం కాదుటే.

'ఛ! ఛ? ఈ రోజుల్లో వెధవ బంగారం ఎవరిక్కావాలి. నీ యిల్లు నీళ్ళు కాదుటే; అతని చేతులు ఆమె పరువాన్ని ముత్యాలరావు పెళ్ళికానట్లు ఫీలౌతున్నాడు. ఆమె నవయువ్వనంలో వున్నట్లు అనుభూతిలో వుండిపోతున్నాడు. అది ఆమె పరువపు ప్రాంగణం అనుకుంటున్నాడు మరి గుప్పిట్లో బిగిస్తున్నాయి.

తడిలేని పెదవుల్ని తడిపేస్తున్నడు. బయటికి ముడ్డైపోయిన ఆమె శరీరాన్ని లెక్క వెయ్యడం లేదు. ముందు మామూలుగా క్రమక్రమంగా మదించిన పోట్లగిత్తలా ఆమె మీదికి వురికాడు.




TANGUDU RANGA RAO
NEWS AGENT
MADAPAM

దిమ్మెరపోయింది సాయమ్మ. వొంట్లోకి అప్పుడే స్పృహవచ్చి నట్లయింది. చాచి పుచ్చుకుని దవడమీద కొట్టింది. గూబగుయ్యమంది ముత్యాలరావుకి. కళ్ళముందు ఇంద్రధనస్సు కదిలినట్లయింది.

'ఏందిరా బాడ్‌ఖావ్; ఏమనుకుంటివిరా. నేనెవులోఎర్కన్నా? పోచమ్మని. నీ పానం తీస్త. ఏం జేస్తవురా నన్ను. నేనూ నాబిడ్డ నీ దూపు తీర్చల్నా లమ్డికే. ఈ లీల్లల్ల మునుగుత. నా పొల్లనీ, పోరగాన్నీ తీస్కొస్త.'

'ఏం జూస్కుని మురుస్తున్నవ్‌రా నీయమ్మా. బట్టలిప్పించి బయటికిగుంజి నీ సిగ్గు తియ్యకుంటే సాయమ్మను కాన్నా దొంగ నాయాల. ఏందనుకున్నావ్ రా? మగడు పోయింద, కులంలేనోళ్ళకి నీతి లేదనుకున్నావురా ..లెగా...'

'అయ్యో! అయ్యో నీకు దండం పెడతానే సాయమ్మా. నిన్ను కౌగిలించుకున్నాను తప్పే. చెంపలేసుకుంటున్నాను. నీ రొమ్ముల్లో తలపెట్టుకున్నాను అదీ తప్పే. నువ్వు మా అమ్మవే తల్లీ!

'సిగ్గు లేదు! గమ్మునుంటే మిండని లెక్క వుందమానుకున్నావ్. గిప్పుడు కొడ్కంటున్నావురా... నీ నాలుక సీలికలు గాను, నీ యింట్ల పీనుగెల్ల. నీ పెండ్లం వూరోళ్ళ పక్కన పండ.'

'రామ!రామ!' వినలేక చప్పున దానికాళ్ళుపట్టేసుకున్నాడు.

సాయమ్మ ఆవేశం చల్లారింది 'గీముచ్చట అమ్మకి చెప్పాల్నార'.

'ఒద్దు. ప్లీజ్ చెప్పకు సాయమ్మా. నువ్వేది చేయమంటే అది చేస్తాను'భయంతో గజగజ లాడిపోతున్నాడు అతను.

'గట్లరా! దార్కి' సాయమ్మ చల్లబడింది.

* * *

లీల్లొచ్చినయ్... లీల్లొచ్చినయ్.

'ఓక్కో, ఓ వదినో లీల్ల టాకొచ్చింది.

సాయమ్మ గట్టుమీద కూర్చుని విలాసంగా జర్దాపాన్ తయారు చేసుకుంటోంది. ఓ వైపు తింటూనే మరో పాన్ సిద్ధం చేసుకుంటోంది.

గుడిసెల్లోకి నీళ్ళు వస్తున్నాయి. రోజూ నీళ్ళ టాంకర్లు వచ్చి శ్రద్ధగా గుడిసెల వాళ్ళకి నీళ్ళు అందిస్తున్నాయి.

ఎక్కడ చూసినా నీళ్ళే. అందరి మొహాల్లో ఆనందపు హరివిల్లులు. అందరి వాకిళ్ళముందూ అందమైన రంగవల్లులు.

సాయమ్మ కొడుకు ఓ పెద్ద నీళ్ళ తొట్టిలో పడవలు వేస్తున్నాడు. కూతురు స్నానం చేస్తోంది. సాయమ్మకి గుడిసెల వాళ్ళు బ్రహ్మరథం పడుతున్నారు. అసలు విషయం ఎవరికీ తెలియదు.

గొప్పోళ్ళింట్లో అంట్లు తోమే సాయమ్మ గొప్పోళ్ళకి చెప్పి తమ బాధల్ని దూరం చేసిందనుకుంటున్నారు.

కూతురు పెళ్ళికి అన్ని ఏర్పాట్లు చేసుకుంది.

రోజా సాయంత్రం ఆడవాళ్ళూ మగవాళ్ళూ ఆమె చెప్పేరాజకీయాలు వింటున్నారు. ఠీవిగా కూర్చున్న సాయమ్మ గొంతు విప్పింది. 'తెర్వి వుంటే స్వేలా మనకి. మన పోరగాండ్లకి సదువు సెప్పియ్యమ్మ.'

'అరె ..ష్టరోడంటే ఎవ్వడా ఏయమ్మ... ఎవుడూ కాదు. మనం .. మనమంటే మనమే... సదువెందుకు జర మతలబు తెలుస్తే జాలు. రేపు ఎలక్షన్ల నేను లీడర్నయిత యీూ గుడిసెలకోర్కు. కరెంటువెట్టిస్త. బడి తెరిపిస్త. రేషన్దుక్నం తెరిపిస్త. మీకేం గావాలన్న సన్నదుగుండ్రి. మనమంతా ఒక్కటిరా...'

'నిజం, నిజం' వెర్రి జనం చందాలు పోగుచేసి రాబోయే ఎలక్షన్లలో సాయమ్మని లీడర్ చేసేందుకు సిద్ధపడుతున్నారు.

సాయమ్మ యింట్లో యిప్పుడు లోటు లేదు. అందరూ నమ్మి యిస్తున్న డబ్బూ, దస్కం, ముల్లే గిల్లే అన్నీ వున్నాయి.

వంకర నవ్వొకటి కొత్తగా నేర్చుకుంది. అదో గొప్ప అస్త్రం అయిపోయింది.

పిడికిట్లో మాటల చాతుర్యంతో ప్రజల్నెలా బంధించాలో సాయమ్మ గ్రహించింది.

చదువు వచ్చివుంటే! 'ఓ మైడియర్ టంగ్ యూ ఆర్ గ్రేట్ అనుకునేది' బహుశా...



ఇల్లు

[illegible]